క్లుప్తంగా

కనుల పండువగా రాములోరి కల్యాణం



మహబూబాబాద్ రూరల్: శ్రీసీతారామచంద్ర స్వామివారు, శ్రీవేంకటేశ్వర స్వామివార్ల సప్తమ బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా రాములోరి కల్యాణోత్సవం శనివారం రాత్రి కనుల పండువగా నిర్వహించారు. మానుకోట జిల్లా కేంద్రంలోని శ్రీరామ ఆలయంలో జరిగిన ఆలయ ప్రధాన అర్చకులు ఎం.వి.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో కల్యాణోత్సవం జరిపి భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. బ్రహ్మోత్సవ పూజల్లో భాగంగా ఆదివారం ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, నిత్యహోమం, బలిహరణోత్సవం పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో వైభవంగా చక్ర తీర్థోత్సవం నిర్వహించి, పూర్ణాహుతి పూజల చేశారు. శ్రీరామ ఆలయంలో శ్రీవేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమవుతాయని అర్చకులు తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక



డోర్నకల్: డోర్నకల్‌లో ఆదివారం జరిగిన జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. స్థానిక జైన్‌భవన్‌లో అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. అసోసియేషన్ రాష్ట్ర పరిశీలకులు హనుమంతరాజ్, రాష్ట్ర జిల్లా ప్రతినిధులు మండలోజు కృష్ణమూర్తి, జిల్లా యువజన క్రీడల అధికారి జ్యోతి సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. జిల్లా ప్రెసిడెంట్‌గా మండలోజు సుధాకర్, వైస్ ప్రెసిడెంట్లుగా దీప్తి, కొత్త కుమార్, జనరల్ సెక్రెటరీగా కొత్త రాంబాబు, కోశాధికారిగా వి.లక్ష్మణ్, జాయింట్ సెక్రెటరీలుగా బి.ప్రియాంక, బి.అశోక్‌కుమార్, మెంబర్లుగా రమేశ్, సురేష్, వాసుదేవ నాయుడు, ఉపేందర్, అనిల్, వెంకటేశ్వర్లు, కుందోజు లవన్ ఎన్నికయ్యారు.

మారనున్న మానుకోట రూపురేఖలు



మహబూబాబాద్ రూరల్: మానుకోట రూపురేఖలు రానున్న రోజుల్లో మారనున్నాయని కాంగ్రెస్ జిల్లా నాయకుడు, రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు అన్నారు. అసెంబ్లీలో మహబూబాబాద్ నియోజకవర్గ సమస్యలపై ఏకరువు పెట్టి అభివృద్ధి కోసం రూ.500కోట్లకుపైగా ప్రతిపాదనలు పంపిన ఎమ్మెల్యే మురళీనాయక్‌ను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, అజయ్, బోయిని మల్లయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం



గూడూరు: మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన మేరుగు వెంకన్న లక్ష్మిల కుమారుడైన మేరుగు రాజు ఈనెల 12న అనారోగ్యంతో మృతి చెందాడు. రాజు మండలంలోని అరవింద విద్యాలయంలో 2007–08 సంవత్సరంలో పదో తరగతి చదివాడు. విషయం తెల్సుకున్న మృతుడి బాల్యమిత్రులు కలిసి రూ.62వేల ఆర్థికసాయం ఆదివారం బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో మిత్రులు మేరుగు శరత్, సమ్మెట చాణక్య, బుర్రి గణేష్, వాంకుడోతు చప్మా, సురేష్ పాల్గొన్నారు.

ఎంపీకి కృతజ్ఞతలు

గార్ల: గార్ల రైల్వేస్టేషన్‌లో మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదలకు కృషి చేసిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్‌కు కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం గార్లలో ఆయన మాట్లాడారు.

క్రీడాకారులకు ప్రాధాన్యం



తొర్రూరు: తెలంగాణ రాష్ట్రంలోని క్రీడాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణానికి చెందిన క్రీడాకారిణి శివశీక ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన ఇంటర్నేషనల్ చెస్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మోడల్ సాధించింది. ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రారంభమెప్పుడో?

- రూ.2కోట్లతో 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం
- ఆరు నెలలు గడుస్తున్నా.. ప్రారంభానికి నోచుకోని వైనం
- విద్యుత్ అంతరాయంతో ప్రజల ఇబ్బందులు



నర్సింహులగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్

నెల్లికుదురు: అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను రైతులకు అందించేందుకు నెల్లికుదురు మండలం నర్సింహులగూడెం గ్రామంలో ప్రభుత్వం 2023–24లో రూ.2కోట్ల నిధులు మంజూరు చేసి 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించారు. కాని ఇప్పటి వరకు ప్రారంభించ లేదు, గ్రామస్తులకు విద్యుత్‌ను అందించడం లేదు. నెల్లికుదురు మండలం నర్సింహులగూడెం గ్రామ శివారు ఏడు గిరిజన తండాలు, ఆలేరు, గ్రామ శివారు తండా, బంజర గ్రామాల రైతులు విద్యుత్ అంతరాయంతో పంటల సాగుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టింది. కాని నిర్మాణం పూర్తయి 6నెలలు గడుస్తున్నా ప్రారంభించడంలో అధికారులు విఫలం అయ్యారు. దీంతో నూతన సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల రైతులు, గ్రామస్తులు విద్యుత్ అంతరాయంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి, నిరంతర విద్యుత్‌ను అందించాలని రైతులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

విద్యుత్ అంతరాయంతో ఇబ్బందులు



ఆలేరు గ్రామానికి ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం, మహబూబాబాద్ మండలం అమనగల్ విద్యుత్ సబ్‌స్టేషన్ల నుంచి విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. కాని విద్యుత్ అంతరాయంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు నర్సింహులగూడెం గ్రామంలో నిర్మించిన నూతన సబ్ స్టేషన్ ప్రారంభించాలి.

– తారక రామరాజు, రైతు, ఆలేరు

నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తాం..

- డీఈ మధుసూదన్



పొలంబాటలో పాల్గొన్న డీఈ మధుసూదన్

తొర్రూరు రూరల్: వేసవిలో పంటలు ఎండిపోకుండా, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని విద్యుత్‌శాఖ డీఈ మధుసూదన్ అన్నారు. ఆదివారం మండలంలోని పత్తేపురం గ్రామంలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఈ మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రైతులు తమ మోటార్లకు అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు పెట్టుకోవద్దన్నారు. ప్రతి రైతు విద్యుత్‌ను ఆదా చేసేందుకు కెపాసిటర్లను వినియోగించుకోవాలని, అవసరమైతే అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామన్నారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్యం



తొర్రూరు రూరల్: మాట్లాడుతున్న కొత్తపెల్లి రవి

తొర్రూరు రూరల్/పెద్దవంగర: తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వచ్చే నెల 5న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపెల్లి రవి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని అరిపిరాల, చీకటాయాపాలెం, మాటేడు, వెంకటాపురం గ్రామాల్లో జీపీ కార్మికులతో సమావేశాలు నిర్వహించి, పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికులు వెట్టిచాకిరి చేస్తున్నారని, చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న కార్మికులపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్‌లో చేపట్టే ఉద్యమాలపై కార్యాచరణను రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పాడ్య బీక్, సోమనర్సయ్య, బుచ్చిలింగం, లింగమూర్తి, వెంకన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

నెహ్రూసెంటర్: ఇటీవల నర్సింహులపేట మండలంలోని పెద్దనాగారం స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కూలీలను దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌తో కలిసి ఆదివారం పరామర్శించారు. బాధితులను కలిసి బాధితులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుని ఆర్థికసాయాన్ని అందజేశారు. ప్రమాదానికి కారణమైన లారీని పట్టుకునేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి రూ.10లక్షలు, గాయపడిన వారికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం అందించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మాజీ జెడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, సట్ల నాగలక్ష్మి, తూర్పాటి చిన్న అంజయ్య, సీతారాములు పాల్గొన్నారు.

తొర్రూరు రూరల్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, తీవ్ర గాయాలైన మండలంలోని చెర్లపాలెం, మాటేడు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు విస్మరించిన ప్రభుత్వం



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

గార్ల: సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాసరావు ఆరోపించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు రూ.2లక్షలు పైబడిన పంట రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. అసెంబ్లీలో రూ.2లక్షలు పైబడిన రుణం తీసుకున్న రైతులకు మాఫీ చేయడం లేదని ప్రకటించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. రైతులందరికీ రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి అలువాల సత్యవతి, అంబటి వీరస్వామి, ఇమ్మడి గోవింద్, రాజారావు, చింత ఎల్లయ్య పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: ఏప్రిల్ 21, 22 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగే తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంద శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో మహాసభల పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 28వ తేదీన చలో ఢిల్లీ, పార్లమెంట్ ఎదుట ధర్నాను కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని, కార్మిక శాఖ ద్వారా అందజేస్తున్న బెనిఫిట్స్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బూర్గుల శ్రీను, ఎండి. పాష, తండ సతీష్, కూరాకుల పాల్, గులగట్టు శ్రీను, మేక వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ త్యాగం మరువలేనిది



మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న భగత్ సింగ్ స్టడీ సర్కిల్ సభ్యులు



గార్ల: కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఉరికొయ్యను ముద్దాడిన భగత్‌సింగ్ త్యాగం మరువలేనిదని, ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. – సాక్షి నెట్‌వర్క్



కురవి: నివాళులర్పిస్తున్న నాయకులు

ఐకమత్యంతో సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్: సమస్యల పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా గిరిజనులందరు ముందుకుసాగాలని మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం సేవాలాల్ గుడి ప్రాంగణంలో ఆదివారం సంఘ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో మాత్రమే పార్టీలు, వర్గాలు ఉంటాయని, ఆ తరువాత అందరం కలిసి మెలిసి ఉంటూ గిరిజనుల బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తిరుపతిలోని హాతీరాం బావాజీ మఠం ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని, వాటిని కాపాడేందుకు అక్కడి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రాందాస్, అంగోత్ కిషన్, ధరావత్ బాలు, భూక్య సురేష్, గుగులోత్ రామచంద్రు, రమేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీపీఎస్ అంతమయ్యే వరకు పోరాడాలి

మహబూబాబాద్ అర్బన్: ఏపీఎస్ పోరాట స్ఫూర్తితో సీపీఎస్ అంతమయ్యే వరకు ఉపాధ్యాయులు పోరాడాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాలలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ఉపాధ్యాయులు నివాళులర్పించారు. కార్యక్రమంలో యాకూబ్, హుస్సేన్, మంజుల, హరినాయక్, సంజీవ పాల్గొన్నారు.

బెట్టింగ్‌లకు పాల్పడితే చర్యలు

గూడూరు: ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్‌లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ జి.సూర్యప్రకాష్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని సర్కిల్ పీఎస్‌లో ఆదివారం ఆయన మాట్లాడారు. గతంలో ఎంతో మంది బెట్టింగులకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకున్నారన్నారు. ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలో బియ్యం, మైక్‌సెట్ చోరీ

నెల్లికుదురు: గుర్తు తెలియని వ్యక్తులు బియ్యం ఎత్తుకెళ్లిన సంఘటన ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వ పాఠశాలలో గది తాళం పగులగొట్టి 3బస్తాలు బియ్యం, మైక్‌సెట్‌ను ఎత్తుకెళ్లారు. జరిగిన సంఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

తెగుళ్ల నివారణపై అవగాహన

కేసముద్రం: మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామంలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వరంగల్‌కు చెందిన విద్యార్థినులు, వివిధ రకాల పంటలకు సోకే తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఉల్లికోడు, కత్తెర పురుగు తెగుళ్ల నివారణకు తీసుకునే చర్యలను వివరించారు. కార్యక్రమంలో రైతులు ఆరిద్రపు శ్రీనివాస్, గడిపెల్లి రవికుమార్, అంబటి నాగమల్లు, సింగిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కాసు సతీష్, లింగాల యుగేంధర్, శ్యామ్, ఐలయ్య పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

దంతాలపల్లి: భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్ గురుల వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో వాల్‌పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ, పీవైఎల్ మండల నాయకులు ఉత్తం గణేష్, మహేష్, పాల్గొన్నారు.

ముందస్తు అరెస్ట్

నెల్లికుదురు: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం మండల కేంద్రం నుంచి చలో హైదరాబాద్‌కు వెళ్తున్న వంట కార్మికులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం దారుణమని భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు ఇసంపెల్లి సంగీత ఆవేదన వ్యక్తం చేశారు.

సీదలమ్మ జాతర

గంగారం: మండలంలోని మడగూడెం గ్రామంలోని యాప వారి ఇలవేల్పు అయిన శ్రీశ్రీశ్రీ సీదలమ్మ జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం 5గంటలకు ఆడబిడ్డలు వనదేవతలకు గంగాస్నానం చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి 2గంటలకు గుడిమెలుగుట, తెల్లవారుజామున 4గంటలకు దేవతను వనప్రవేశం చేయించారు

ఆలయ ప్రతిష్ఠాపన వేడుకలు

డోర్నకల్: మండలంలోని గొల్లచర్ల గ్రామ ఎస్సీ కాలనీలో ఆదివారం బంగారు మైసమ్మ తల్లి ఆలయ తృతీయ వార్షిక వేడుకలు వైభవంగా జరిగాయి. మహిళలు జల బిందెలతో అభిషేకాలు నిర్వహించి బోనాలు చెల్లించుకున్నారు.

ఎమ్మెల్సీకి సన్మానం



మహబూబాబాద్ అర్బన్: ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిగా గెలుపొందిన మల్కా కొమురయ్యను తపస్ ఉపాధ్యాయ సంఘం మానుకోట జిల్లా బాధ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ, రాజశేఖర్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

మహబూబాబాద్ రూరల్: పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లింలకు కిసాన్ పరివార్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఉమర్ ఫారూఖ్ మసీదులో ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ వివేక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సీసీ రోడ్లతో తండాల అభివృద్ధి



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న గోపానాయక్

కురవి: సీసీ రోడ్ల నిర్మాణాలతో తండాలు అభివృద్ధి చెందుతాయని, వర్షాకాలంలో బురద లేకుండా ఉంటుందని బంగారుగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ గోపానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) శివారు బంగారుగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో రూ.5లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండాల్లో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, సీసీతో రోడ్లు బాగుపడుతాయని తెలిపారు. అంతర్గత రోడ్లపై గతంలో గుంతలు ఏర్పడి, వర్షాకాలంలో మురుగునీరు నిల్వ ఉండేదన్నారు. బురద సమస్యకు పరిష్కారం దొరికిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లూనావత్ విజయ్ నాయక్, గోపాల్‌రెడ్డి, సీతారాం రెడ్డి, నరేష్, ఈర్య, భద్రు, దేవుడు, శ్రీను, శివ, దళ్లు, రాందాస్, దస్మ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

మహబూబాబాద్ రూరల్: విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌కు ఆదివారం తెలంగాణ విద్యుత్ మీటర్స్ రీడర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఆదిల్ షా, ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి నాగరాజు మాట్లాడుతూ.. విద్యుత్ శాఖలో మీటర్ రీడింగ్ కార్మికులుగా తాము 25 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడితే తమ జీవితాలు బాగుపడతాయని ఎదురుచూశామని పేర్కొన్నారు. తమను పర్మనెంట్ చేయాలన్నారు.

రైలెక్కిన జేసీబీలు



డోర్నకల్ రైల్వే స్టేషన్ మీదుగా గూడ్స్ రైలులో భారీగా తరలివెళ్లిన జేసీబీ యంత్రాలు స్థానికులను ఆకట్టుకున్నాయి. జేసీబీలతో వరంగల్ వైపు వెళ్తున్న గూడ్స్ రైలు డోర్నకల్ స్టేషన్‌లో కొంత సేపు నిలుపగా.. స్థానికులు ఆసక్తిగా తిలకించారు.

– డోర్నకల్

మంద కృష్ణ పోరాట ఫలితమే వర్గీకరణ



చిన్నగూడూరు: మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

చిన్నగూడూరు: మంద కృష్ణమాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆమోదమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేశ్ అన్నారు. ఆదివారం మండలంలోని విస్సంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కంచనపల్లి విద్యాసాగర్, ధర్మారపు ఉపేందర్, శాగంటి నర్సయ్య, శాగంటి శ్రీను, మాదారపు సతీష్, మీసాల నర్సయ్య కొమ్ము మధు, కొండ్ర రాములు, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్: ఎస్సీ వర్గీకరణకు ఆమోదం పొందేందుకు కృషి చేసిన మంద కృష్ణమాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్ పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఏపూరి రమణ, గనిపాక స్వామి, గాజుల వేణు, మధు, శరత్, మల్లయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కొత్తగూడ: ఆదివాసీ లిబరేషన్ టైగర్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంజ రాము వర్ధంతి వాల్‌పోస్టర్లను మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో తుడుందెబ్బ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ.. ఈనెల 27 మండలంలోని మోకాళ్లపల్లిలో జరిగే వర్ధంతి సభకు ఆదివాసీలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బూర్క యాదగిరి, మల్లెల రాము, వెంకటరత్నం, కృష్ణ, సమ్మయ్య, కుంజ పాపయ్యలు పాల్గొన్నారు.

క్రీడలతోనే ఉద్యోగ అవకాశాలు



మహబూబాబాద్ అర్బన్: క్రీడలతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మానుకోట కరాటే అకాడమీ ఫౌండర్ సీనియర్ మాస్టర్ వీరు నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మానుకోట కరాటే ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. పోటీల్లో తొర్రూరు మండలానికి చెందిన శ్రీధర్ అకాడమీ క్రీడాకారులు 15మంది, మానుకోట జిల్లా నుంచి సుమారు 40 మంది క్రీడకారులు పాల్గొని బెల్ట్‌లు, సర్టిఫికెట్లు అందుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్లు ఊరుకొండ చంద్రశేఖర్, గణపాక రవి, సాయిచందు, సాయిప్రకాష్ పాల్గొన్నారు.